**2nd September 2017: Swatch Bharat Programme**





# ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛ భారత్



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విద్యార్థులు

**వేంపల్లె :** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో స్వచ్ఛ పట్వాడా కార్యక్రమాన్ని డైరెక్టర్ భగవన్నారాయణ శుక్రవారం ప్రారంభించారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 15రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.

సాక్షి
Sat, 02 September 2017
epaper.sakshi.com//c/22004203

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**వేంపల్లె, న్యూస్‌టుడే:** స్వచ్ఛభారత్‌తో ప్రగతి సాధ్యమని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్లు భగవన్నారాయణ, వెంకటబసవరావు అన్నారు. శుక్రవారం ట్రిపుల్ ఐటీల్లో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రాంగణాల్లో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ గ్రామాలు, కళాశాలల్లో పరిశుభ్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో అమరేంద్రకుమార్, గంగయ్య, కొండారెడ్డి, హనుమంతరావు, సురేష్‌బాబు, భాస్కరయ్య, బ్రహ్మానందయ్య, వెంకటరమణ, కృష్ణయ్య పాల్గొన్నారు.



కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరుస్తున్న అధికారులు

## 3 rd September 2017: Swatch Bharat Programme





# విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలి

**వేంపల్లె, న్యూస్‌టుడే:** ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య భగవన్నారాయణ అన్నారు. స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇక్కడి ఇంజినీరింగ్ విభాగ ప్రాంగణం నుంచి రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఒంగోలు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలోను స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణంలోని చెత్తాచెదారాన్ని విద్యార్థినులు తొలగించి శుభ్రపరిచారు. పరిపాలన అధికారులు అమరేంద్రకుమార్, గంగయ్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త భాస్కరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం.ఎన్.బ్రహ్మానందయ్య, డాక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. :


ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న డైరెక్టర్, ఏవో


ఒంగోలు ట్రిపుల్ ఐటీలో విద్యార్థినుల శ్రమదానం

## 5th September 2017: Swatch Bharat Programme







## 6th September 2017: Swatch Bharat Programme





## 7th September 2017: Swatch Bharat Programme



# 8th September 2017: Swatch Bharat Programme



## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టాలి



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న డైరెక్టర్, విద్యార్థులు

**వేంపల్లె, న్యూస్‌టుడే:** స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్లు భగవన్నారాయణ, వెంకటబసవరావు అన్నారు. గురువారం ఆయా ట్రిపుల్ ఐటీల్లో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత క్యాంపస్, కొత్త క్యాంపస్‌లలో దారి పొడవునా ఉన్న పిచ్చిమొక్కలను విద్యార్థులు తొలగించారు. మరికొన్ని చోట్ల మొక్కలు నాటి నీరు పోశారు. ఏవో అమరేంద్ర కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త భాస్కరయ్య, ఎన్ఎస్ఎస్ 8వ విభాగం అధికారి డాక్టర్ వెంకటరమణ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ ఏవో గంగయ్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కృష్ణయ్య, పీఆర్వో అనీల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**10 th September 2017: Swatch Bharat Programme**



